# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 83 ఆదివారం 21-12-2025 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## రూ.3 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బుల కోసం...

## తండ్రిని హతమార్చిన కొడుకులు..



తండ్రికి రూ.3 కోట్ల ఇన్సూరెన్స్ చేయించిన ఇద్దరు కుమారులు దారుణానికి ఒడిగట్టారు. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కన్నతండ్రిని చంపేశారు. అయితే మొదట ఒక పామును తీసుకొచ్చి తమ తండ్రికి కాటు వేయించారు. కానీ అది విషపూరిత పాము కావడంతో ఆ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. దీంతో ఆ తర్వాత విషపూరిత పాముతో కాటు వేయంచడంతో.. ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషయం కాస్తా బయటికి రావడంతో పోలీసులు రంగంలోకి దిగి.. మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేశారు. డబ్బు మీద ఆశ మనిషిని ఎంతకైనా తెగించేలా చేస్తుంది అనడానికి తమిళనాడులో జరిగిన ఈ ఘటనే నిదర్శనం. తిరువళ్లూరు జిల్లాలో రూ. 3 కోట్ల ఇన్సూరెన్స్ సొమ్ము కోసం ఇద్దరు కుమారులు తమ తండ్రిని అత్యంత దారుణంగా పాము కాటుతో చంపించారు. మొదట దీన్ని ప్రమాదవశాత్తు జరిగిన మరణంగా అందరూ భావించినప్పటికీ.. ఇన్సూరెన్స్ సంస్థకు వచ్చిన అనుమానం ఈ మిస్టరీని ఛేదించింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వల్ల వచ్చిన అప్పులను తీర్చుకోవడానికి కన్నతండ్రినే ఇద్దరు కుమారులు కడతేర్చిన ఈ అమానుష ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. తిరువళ్లూరు జిల్లా పొదటూర్‌పేట్‌కు చెందిన ఈపీ గణేశన్ అనే 56 ఏళ్ల వ్యక్తి.. స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. అక్టోబర్ 22వ తేదీన ఈపీ గణేశన్.. తన ఇంట్లోనే పాము కాటు వేయడంతో మరణించారు. ఆయన కుమారుడు మోహన్‌రాజ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. వారు సాధారణ మరణంగా కేసు నమోదు చేశారు. అయితే ఈపీ గణేశన్ పేరు మీద ఉన్న రూ. 3 కోట్ల భారీ బీమా క్లెయిమ్ కోసం కుమారులు దరఖాస్తు చేయడంతో అసలు కథ వెలుగులోకి వచ్చింది. ఈపీ గణేశన్ మరణించిన వారం రోజుల్లోనే కుమారులు క్లెయిమ్ కోసం రావడంతో పాటు.. అతని పేరు మీద ఆదాయానికి మించి అధిక మొత్తంలో పాలసీలు ఉండటాన్ని బీమా అధికారులు గుర్తించారు. ఆ ఇద్దరు కుమారుల ప్రవర్తనపైనా.. ఇన్సూరెన్స్ అధికారులకు అనుమానం రావడంతో ఐజీ అస్రా గార్గ్, ఎస్పీ వివేకానంద శుక్లా దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి విచారణ జరపగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులైన ఈపీ గణేశన్ కుమారులు మోహన్‌రాజ్ (26), హరిహరన్ (27) ప్రైవేట్ ఉద్యోగులు కాగా.. వీరిద్దరూ ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఇతర వ్యసనాల వల్ల భారీగా అప్పుల పాలయ్యారు. తండ్రిని చంపితే ఇన్సూరెన్స్ డబ్బుతో పాటు ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని వారు భారీ స్కెచ్ వేశారు. అయితే అక్టోబర్ 15వ తేదీనే తమ స్నేహితుల సాయంతో అటవీ ప్రాంతంలో ఒక నాగు పామును తీసుకొచ్చి నిద్రిస్తున్న తండ్రి కాలుపై కరిపించేలా చేశారు. అయితే స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించడంతో ఆయన ప్రాణాలతో బయటపడ్డారు. మొదటి ప్రయత్నం విఫలం కావడంతో.. ఈసారి మరింత విషపూరితమైన కట్టుపామును తీసుకువచ్చారు. అక్టోబర్ 22వ తేదీన తెల్లవారుజామున తండ్రి నిద్రిస్తున్న సమయంలో ఆయన మెడపై ఆ పాముతో కాటు వేయించారు. ఈసారి ఆయన ప్రాణాలు పోయే వరకు ఆస్పత్రికి తరలించకుండా కావాలనే ఆలస్యం చేశారు.

## బీద కుటుంబం నుంచి ఉన్నత శిఖరాలకు



హోమ్ గార్డ్ తిరుమలయ్య కూతురు డాక్టర్...

జి. పావని ప్రతిభకు జిల్లా ఎస్పీ డి.జానకి సన్మానం...

క్రైంఎ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: - మహబూబ్‌నగర్ జిల్లా హోమ్ గార్డ్ ఆర్గనైజేషన్ నందు హెచ్ జి ఓ-63 తిరుమలయ్య కూతురు జి. పావని కష్టపడి చదివి వైద్య రంగంలో విశేష ప్రతిభ కనబరచడం గర్వకారణంగా నిలిచింది. జి.పావని 2018 సంవత్సరంలో ఎంబీబీఎస్ ఏ కేటగిరిలో ఉస్మానియా ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించి, 2024లో ఎంబీబీఎస్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన ఆల్ ఇండియా నీట్‌ఉపీజీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంకు 4687 సాధించి, మళ్లీ ఉస్మానియా ప్రభుత్వ వైద్య కళాశాలలో పీజీ మెడికల్ సీటు (పీడియాట్రిక్) సంపాదించారు. బీద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ పట్టుదల, కష్టశీలతతో ఉన్నత స్థాయికి చేరుకున్న జి.పావని తల్లిదండ్రులకు మాత్రమే కాకుండా జిల్లాకే గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, పావనిని తన ఛాంబర్‌కు పిలిపించి ప్రత్యేకంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు. యువతకు ఆదర్శంగా నిలిచే విధంగా ఆమె సాధించిన విజయాలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నగేష్, డబ్లుఆర్ ఎస్సై ఇందిరా అమ్మాయి తండ్రి తిరుమలయ్య ఉన్నారు.

## రాంగ్‌రూట్‌లో వస్తే బండి సీజ్..



- తెలంగాణలో 'అరైవ్.. అలైవ్' స్పెషల్ డ్రైవ్...
- తెలంగాణలో పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలు...
- రాష్ట్రంలో రోజూ సగటున 20 మంది మృతి...
- "అరైవ్.. అలైవ్" పేరుతో పోలీసుల ప్రత్యేక కార్యక్రమం...
- హైవేలపై రాంగ్ రూట్‌లో వస్తే వాహనం అక్కడికక్కడే సీజ్...

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 20 ( గురునాథం జిల్లా బ్యూరో)తెలంగాణలో రహదారి భద్రత తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ సగటున 74 ప్రమాదాలు జరుగుతుండగా, సుమారు 20 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ గణాంకాలు రాష్ట్రంలో నెలకొన్న భయానక పరిస్థితికి అద్దం పడుతున్నాయి. వాహనదారుల నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గతేడాది రోజుకు సగటున 52 వేల ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదు కాగా, ఈ ఏడాది ఆ సంఖ్య 72 వేలకు చేరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ ప్రమాద ఘంటికల నేపథ్యంలో తెలంగాణ పోలీసు శాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది. కేవలం జరిమానాలతో మార్పు సాధ్యం కాదని భావించి, నిబంధనలను కఠినతరం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 'అరైవ్.. అలైవ్' ( అరైవ్- అలైవ్ ) పేరుతో రాష్ట్రవ్యాప్తంగా భారీ అవగాహన కార్యక్రమాలను ప్రారంభించింది. అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం వంటి తీవ్రమైన తప్పిదాలపై ప్రత్యేక నిఘా పెట్టింది. రాబోయే రోజుల్లో నిబంధనలను మరింత కఠినంగా అమలు చేయనున్నారు. ముఖ్యంగా హైవేలపై రాంగ్‌రూట్‌లో ప్రయాణించే వాహనాలను అక్కడికక్కడే స్వాధీనం చేసుకోవాలని యోచిస్తున్నారు. కేవలం శిక్షలే కాకుండా, మానవీయ కోణంలోనూ మార్పు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రహదారి ప్రమాదాల్లో తమ వారిని కోల్పోయిన కుటుంబాల అనుభవాలను వాహనదారులతో పంచుకునే కార్యక్రమాలు చేపట్టనున్నారు. వారి ఆవేదనను వినడం ద్వారానైనా వాహనదారుల్లో మార్పు వస్తుందని, తద్వారా రహదారులను సురక్షితంగా మార్చవచ్చని పోలీసులు ఆశిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి



- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్దకొత్తపల్లి కానిస్టేబుల్ ఆంజనేయులు...
- కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్....

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా: - నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న 2020 బ్యాచ్ కి చెందిన ఆంజనేయులు పిసి 1097. శుక్రవారం అర్ధరాత్రి 11 గంటల సమయంలో ఆదిరాల గేట్ వద్ద నేషనల్ హైవే 167 పైన గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. జిల్లా ఎస్పీ మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అదేవిధంగా పోలీస్ అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ ఎస్బిసిఐ కనకయ్య, పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అజిలాపూర్ గ్రామ నూతన సర్పంచ్ సిద్దగోని రమేష్ గౌడ్ ని సన్మానించిన...



తెలంగాణ రాష్ట్రా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి....

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి: - కల్వకుర్తి నియోజకవర్గంవెల్దండా మండలం:-అజిలాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మరియు వార్డు సభ్యులు శేఖర్ గెలుపొంది,గోలి శ్రీనివాస్ రెడ్డి వద్దకు వచ్చిన సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ సురమల్ల సుభాష్,మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్గూరి స్నేహ దుర్గయ్య కి సన్మానం.

గ్రామంలో ప్రజలకు మెరుగైన పాలన అందించాలి...

ఐటీ, ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామకృష్ణ...

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, గణపవరం డిసెంబర్ 20 ( గురునాథం జిల్లా బ్యూరో) గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన బల్గురు స్నేహ దుర్గయ్య లు అభినందనీయములు అని ఐటి ఎడ్యుకేషన్ మినిస్టర్ నారా లోకేష్ లీగల్ అడ్వైజర్ జడ్జి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఈ మధ్యకాలంలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో గణపవరం గ్రామం నుండి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన బల్గూరి స్నేహ దుర్గయ్యను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడుతూ గ్రామంలో విద్యావంతులను మేధావులను పెద్దల సహకారంతో సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చడంలో ముందుండాలని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లి జిల్లాలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న రెడ్డి, పొశం కృష్ణయ్య, శాంకురి గురవయ్య, వరహల్ రెడ్డి, కసాని శ్రీను, దనమూర్తి, పొశం శ్రీను, మూసిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఆదివారం కల్వకుర్తిలో విద్యుత్ అంతరాయం...

సహకరించాలి అని.. ఏ ఈ ఓ కల్వకుర్తి శీను నాయక్...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: – విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా ఆదివారం మధ్యాహ్నము 12 గంటల నుండి సాయంత్రమే ఐదు గంటల వరకు... ఎంపీడీవో ఆఫీసు రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఆర్డిఓ ఆఫీసు ఎమ్మార్వో ఆఫీస్ మున్సిపాలిటీ మహబూబ్నగర్ చౌరస్తా పోలీస్ స్టేషన్ ఆర్టిసి డిపో ఇంద్రానగర్ శివాజీ చౌక్ ఓల్డ్ మున్సిపాలిటీ సిలార్ పల్లి ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుంది.కావున వినియోగదారులందరూ విద్య సిబ్బందికి సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ కల్వకుర్తి అధికారి ఏ ఈ ఓ శీను నాయక్ తెలిపారు

## ఎన్నికల్లో ఘనవిజయం సాధించి సర్పంచ్ గా గెలిచిన సందర్భంగాఎమ్మెల్యేను కలిసిన...



చీపునుంతల గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న...

ఎక్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా: – పంచాయతీ ఎలక్షన్ లో విజయం సాధించిన చీపునుంతల గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న మరియు వార్డ్ సభ్యులు, వంకూరి శ్రీరాములు, చినుకుంట్ల అంజమ్మ, గుమ్మడి శారద చెన్నకేశవులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నూతనంగా ఎన్నికైనా ప్రజా ప్రతినిధులకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ బండి రఘుపతి, వెంకట్రాజు రెడ్డి, గుజ్జుల మహేష్ , ఎర్రవల్లి వెంకటేష్ మీసాల చెన్నయ్య,, వడ్ల వెంకటేష్ చినుకుంట్ల జంగయ్య,వస్పుల మల్లేష్, బొల్ల శివ యాదగిరి,బాత్తుల శ్రీశైలం గౌడ్, వస్పూల రమేష్,గుమ్మడి పరమేష్, లక్ష్మయ్య, గోస్కె జంగయ్య కుమార్,వంకూరి రాములు, గుజ్జుల రాజు, విజయ్, వంకూరి శివ సాయినాథ్, రాఘవేందర్, మహేందర్ పాల్గొన్నారు

## క్రిస్మస్ మ్యూజికల్ ర్యాలీ కరపత్రం ఆవిష్కరణ.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 20 ( గురునాథం జిల్లా బ్యూరో )వండర్ఫుల్ ఫాస్టర్స్ కోదాడ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 21వ తారీఖున క్రిస్మస్ మ్యూజికల్ ర్యాలీ కి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ మాట్లాడుతూ డిసెంబర్ 21వ తారీకు సాయంత్రం నాలుగు గంటలకు సిసి రెడ్డి కాన్వెంట్ నుంచి ప్రారంభమై పెద్ద ఎత్తున మ్యూజిక్ ర్యాలీ పట్టణములు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ప్రజా నాయకులు గడ్డం వెంకట సూర్యరెడ్డి తదితరులు పాల్గొంటారని ఈ ర్యాలీలో కోదాడ ప్రాంత క్రైస్తవులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డా జె సుదర్శనం, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ డా కె జోసెఫ్, క్రైస్తవ జాతీయ నాయకులు బిషప్ సామ్యూల్, జిల్లా మీడియా కన్వీనర్ జె జె సామ్యూల్ సన్, పాస్టర్లు కె. శ్యామ్ సుందర్, పి. సైమన్, కొర్నెలి, దానియేలు, రాము జేకర్యా, సురేష్, జాబెజ్, హానోక్ పీటర్, జాషువా, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మోతే. డిసెంబర్ 20 ( గురునాథం జిల్లా బ్యూరో ) 21-12-2025 ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 1-30 గంటల వరకు కోదాడ పట్టణం లోని దేగబాబు ఫంక్షన్ హాల్ లో కోదాడ నియోజక వర్గ పరిధిలో మోతె మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లకు మన ప్రియతమ నాయకులు నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కావున మన మోతె మండల పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నూతన ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ముఖ్య నాయకులు విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం. కీసర సంతోష్ రెడ్డి.మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.



# కమతం రాఘవయ్య ఆశయాలను సాధిద్దాం.



గన్నా చంద్రశేఖర్.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, తమ్మర బండ పాలెం. డిసెంబర్ 20 ( గురునాథం జిల్లా బ్యూరో)కోదాడ ప్రాంత భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు తమ్మర బండ పాలెం గ్రామానికి చెందిన కమతం రాఘవయ్య ఆశయాలను సాధిద్దామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు యువతకు పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మరబండ పాలెం లోని రాఘవయ్య స్తూపం వద్ద 35వ వర్ధంతి కార్యక్రమాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గన్నా చంద్రశేఖర్ , బెజవాడ వెంకటేశ్వర్లు, కోదాడ మండల సిపిఐ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, అల్వాల పురం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కమతం రాఘవయ్య చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఆయన త్యాగం, కృషి, మరువలేనిదని తెలిపారు. రాఘవయ్య చనిపోయి 35 సంవత్సరాల అయినప్పటికీ ప్రజలు ఆయనను మరువలేని గొప్ప నాయకుడని గుర్తు చేశారు. నిరుపేదల పక్షాన ఎన్నో పోరాటాలు నిర్వహించి అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి బాటలు వేసిన మహనీయుడని తెలిపారు. నేటి యువత ఆయన ఆశయాలను సాధించిన నాడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోతురాజు రాజేశ్వరరావు, కొండ కోటేశ్వరరావు, నిడిగొండ రామకృష్ణ, నిడిగొండ రాంబాబు, చర్ల నవీన్, కమతం పుల్లయ్య, రాయపూడి కాటమరాజు, కంబాల స్వామి, పోతురాజు గిరి, పసుపులేటి గోవిందరావు, నిడికొండ శ్రీను, పి. సుధాకర్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి.

పాలకవర్గంతో కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా బాబ్జి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, మంగళ తండా. డిసెంబర్ 20 ( గురునాథం జిల్లా బ్యూరో )మండల పరిధిలోని మంగళ తండా గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బి. బాబ్జి గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామంలో ఉన్న సమస్యలన్నీ ప్రజలు పాలకవర్గంతో చర్చించి అభివృద్ధికి బాటలు వేస్తానని తెలిపారు. డిసెంబర్ 22వ తారీకు జరిగే ప్రమాణ స్వీకారానికి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి హాజరవుతున్నారని పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. మంత్రి స్థానిక శాసన సభ్యురాలు నలమాల పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రమాణ స్వీకారం రోజు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.



## ప్రపంచ ధ్యాన దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న, తహసీల్దార్ ధృవకుమార్



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు డిసెంబర్ 20 చిలుకూరు మండల రిపోర్టర్ సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని శాంతి, కరుణ మరియు ఐక్యత కోసం డిసెంబర్ 21న రాత్రి 8 గంటలకు జరిగే హార్ట్ ఫుల్ నెస్ ధ్యానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చిలుకూరు తహశీల్దార్ ధ్రువ కుమార్ శనివారం పిలుపునిచ్చారు. ఈ సంధర్బంగా ప్రపంచ దినోత్సవ పోస్టర్, కరపత్రాలను కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, జడ్పీ హైస్కూల్, గ్రామపంచాయతీ, పశువైద్యశాల కార్యాలయాల్లో ప్రపంచ ధ్యాన దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ, పోస్టర్లను, కరపత్రాలను అందజేశారు. దాదాపు 40,000 మంది కన్హా శాంతివనంలో ప్రత్యక్షంగానూ అలాగే ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఆన్‌లైన్‌లోనూ ధ్యానం చేస్తారు. అదేవిధంగా లింక్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, జోనల్ కోఆర్డినేటర్ వరప్రసాద్, సిసి శివరాం ప్రసాద్, పర్యవేక్షకులు కేఎల్ఎన్ ఆచార్యులు, అభ్యసిసులు కస్తూరి రాములు, పుట్టపాక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బ్యాగులు, పెన్నులు ప్యాడ్లు పంపిణీ.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, డిసెంబర్ 20 ( గురునాథం జిల్లా బ్యూరో) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బర్త్ డే సందర్భంగా వైయస్సార్ యూత్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకి 150 స్కూల్ బ్యాగులు, ఫ్యాడ్లు, పెన్నులు విద్యార్థులకి భోజనం సౌకర్యాలను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య పాల్గొని విద్యార్థులకు బ్యాగులు, ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యూత్ సభ్యులను అభినందించారు. గ్రామంలో విద్యను బలోపేతం చేయడానికి యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి చినకోటయ్య, ఆదిరెడ్డి, పిడమర్తి కరుణ ఉపేందర్, కాసాని శ్రీను, కాసాని సత్యం, గడ్డం రామిరెడ్డి, చెన్నారెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, గౌతమ్ రెడ్డి,విజయమ్మ, పుష్ప, గోవర్ధన్ రెడ్డి, కోటిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, సామ్రాజ్యం, సంతోషం, ఆసానమ్మ, సంధ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు గ్యాస్ కనెక్షన్ అందజేస్తున్న నిర్వాహకులు



క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు డిసెంబర్ 20 చిలుకూరు మండల రిపోర్టర్ సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా అందించే ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి మండల అధ్యక్ష కార్యదర్శులు మహేష్ కొండా శ్రీను అన్నారు. చిలుకూరు మండల కేంద్రంలోని ఆర్ ఎన్ ఆర్ కాలనీలో శనివారం నాడు భారత్ గ్యాస్ వారు మహిళలకు ఉచితంగా అందజేసిన గ్యాస్ కనెక్షన్ ను, బెల్లంకొండ అంకిత, భర్త వీరబాబు కు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కట్టెలపై ద్వారా వంట చేయటానికి మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ తో పాటు స్టవ్ సిలిండర్ అందజేస్తున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి,సీనియర్ నాయకులు జిల్లా నాయకులు, భారత్ గ్యాస్ నిర్వాహకులు కొల్లు శ్రీనివాస్ మరియు సిబ్బంది వెంకటనారాయణ, అశోక్, నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.




# 'ఇలాంటి ప్రశ్నలు అడగకూడదు ఇర్ఫాన్ భాయ్'..




దక్షిణాఫ్రికాపై జరిగిన ఆఖరి టీ20 మ్యాచ్‌లో సంజు శాంసన్ టాప్ ఫామ్‌తో రాణించి, ఓపెనర్‌గా తాను ఫిట్‌గా ఉన్నానని నిరూపించుకున్నాడు. శుభ్‌మన్ గిల్ వైఫల్యం నేపథ్యంలో సంజును పక్కన పెట్టడంపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే, జట్టు మేనేజ్‌మెంట్‌తో తనకు స్పష్టమైన కమ్యూనికేషన్ ఉందని, కోచ్, కెప్టెన్ నిర్ణయాలను అర్థం చేసుకున్నానని సంజు తెలిపాడు. రాబోయే సిరీస్‌లో ఓపెనర్‌గా ఆడతావా అని ఇర్ఫాన్ పఠాన్ అడిగిన ప్రశ్నకు అతను నవ్వుతూనే దాటేశాడు. టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇచ్చిన సంజు శాంసన్ సౌతాఫ్రికాపై ఆఖరి టీ20లో టాప్ ఫామ్‌తో రాణించాడు. ఓపెనర్‌గా తాను 100 శాతం ఫిట్‌గా ఉన్నానంటూ నిరూపించుకున్నాడు. శుభమన్ గిల్ గాయంతో జట్టుకు దూరమవ్వడంతో సంజుకి ఛాన్స్ దొరకగా, దాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. అయితే, మ్యాచ్ అనంతరం తన ఓపెనర్ స్లాట్‌పై ఇర్ఫాన్ పఠాన్ అడిగిన ప్రశ్నలకు సంజు శాంసన్ నవ్వుతూనే దాటేశాడు. అహ్మదాబాద్‌లో జరిగిన ఐదో టీ20లో సంజు శాంసన్ 22 బంతుల్లో 37 పరుగులు చేసి, టాప్ ఆర్డర్‌లో ఆడే అవకాశం ఇస్తే తాను ఏం చేయగలడో మరోసారి నిరూపించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. ఆసియా కప్ 2025తో శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా భారత టీ 20 జట్టులోకి తిరిగి రావడంతో, సంజు శాంసన్ ఓపెనింగ్ స్థానం కోల్పోయాడు. దాంతో అతడిని మిడిల్ ఆర్డర్‌కు పంపారు. అక్కడ ఆశించిన పరుగులు రాకపోవడంతో, చివరకు సంజును తుది జట్టులో నుంచి తప్పించారు. అయితే గిల్ కూడా ఓపెనర్‌గా పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఆసియా కప్ నుంచి తిరిగి జట్టులోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క అర్ధశతకం కూడా చేయలేకపోయాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఈ సిరీస్‌లో గిల్ మూడు మ్యాచ్‌లు ఆడి 4, 0, 28 పరుగులే చేశాడు. దీంతో సంజును పక్కన పెట్టడంపై విమర్శలు మరింత పెరిగాయి. మ్యాచ్ అనంతరం జియో హాట్‌స్టార్‌లో ఇర్ఫాన్ పఠాన్, వరుణ్ ఆరోన్‌లతో మాట్లాడిన సంజు, జట్టు మేనేజ్‌మెంట్‌తో తనకు స్పష్టమైన కమ్యూనికేషన్ ఉందని చెప్పాడు. “ముందు పెద్ద టోర్నమెంట్ ఉంది. జట్టు వాతావరణం చాలా ముఖ్యం. నేను చాలా కాలంగా ఈ సిస్టమ్‌లోనే ఉన్నాను. కోచ్, కెప్టెన్ ఏం చేయాలని చూస్తున్నారో నాకు అర్థమవుతోంది. నేను అనుభవం ఉన్న ఆటగాడిని” అని సంజు అన్నాడు. “గౌతమ్ గంభీర్, సూర్యకుమార్ యాదవ్‌లతో నాకు మంచి సంబంధం ఉంది. వాళ్లతో కమ్యూనికేషన్ ఎప్పుడూ ఓపెన్‌గా ఉంటుంది” అని కూడా తెలిపాడు. అయితే, రాబోయే న్యూజిలాండ్ సిరీస్‌లో సంజు ఓపెనర్‌గా ఆడతావా? అని ఇర్ఫాన్ పఠాన్ అడగడంతో, సంజు ఒక్కసారిగా నవ్వేశాడు. స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా సరదాగా స్పందించాడు. “భయ్యా, మీరు కుదిర్చేస్తే నేను ఓపెన్ చేస్తా. నేను ఏమి చెప్పాలి చెప్పండి. ఇలాంటి ప్రశ్నలు అడగకూడదు ఇర్ఫాన్ భాయ్” అంటూ సంజు నవ్వేశాడు. ఈ సమాధానం అక్కడ ఉన్నవారందరినీ నవ్వించింది.


## ఇద్దరి షాట్లతో స్టేడియంలో షాక్



భారత్ - దక్షిణాఫ్రికా మధ్య అహ్మదాబాద్ వేదికగా జరిగి టీ20 మ్యాచ్‌లో సంజు శాంసన్, హార్దిక్ పాండ్యా విధ్వంసకర బ్యాటింగ్‌తో అంపైర్, కెమెరామెన్ గాయపడ్డారు. సంజు షాట్ అంపైర్ మోకాలికి తగలగా, హార్దిక్ సిక్సర్ కెమెరామెన్ భుజానికి తాకింది. ఇద్దరూ నొప్పి నుంచి కోలుకుని, మ్యాచ్ కొనసాగించారు. హార్దిక్ కెమెరామెన్‌ను హగ్ చేసుకుని క్షమాపణ చెప్పడం అందరినీ ఆకట్టుకుంది. సంజు శాంసన్ కూడా నేరుగా అంపైర్ దగ్గరకు వెళ్లి పరామర్శించాడు. అహ్మదాబాద్ టీ20లో టీమిండియా బ్యాటర్లు బాదుడే బాదుడూ అన్నట్టు దొరికిన బంతిని దొరికినట్టుగా బాదేశారు. చాలా కాలం తర్వాత ప్లేయింగ్ 11లో ప్లేస్ దక్కించుకున్న సంజు తనను తాను నిరూపించుకుంటే, హార్దిక్ తన పవర్ హిట్టింగ్ షాట్లతో మరోసారి రెచ్చిపోయాడు. అయితే, ఈ ఇద్దరి షాట్లకు పాపం స్టేడియంలో అంపైర్, కెమెరామెన్ బలయ్యారు. ఆ బలవ్వడమంటే కాసేపు నొప్పితో అల్లాడారు అనమాట!భారత్ - సౌతాఫ్రికా సిరీస్ డిసైడర్ మ్యాచ్‌లో టీమిండియా మొదట బ్యాటింగ్ చేసింది. అహ్మదాబాద్ పిచ్‌పై భారీ స్కోర్ నమోదయ్యే అవకాశం ఉండటంతో ఆరంభం నుంచి బ్యాటర్లు దూకుడుగానే ఆడారు. ఓపెనర్ సంజు శాంసన్ పవర్ ప్లే ఆఖరి ఓవర్‌లో స్ట్రయిట్ ఫోర్ కొట్టేందుకు భారీ షాట్ ఆడాడు. అది బౌలర్ చేతిని తాకుతూ అంపైర్ మోకాలికి తగిలింది. గట్టి షాట్ కావడం, అది కూడా సరిగ్గా మోకాలికే తగలడంతో అంపైర్ రోహన్ పండిట్ అల్లాడిపోయాడు.

# 16 బంతుల్లో ఫిఫ్టీ..






టీ 20 ప్రపంచకప్ 2026కి ముందు హార్దిక్ పాండ్యా తన విశ్వరూపం చూపించాడు. సౌతాఫ్రికాతో జరిగిన ఆఖరి టీ 20 మ్యాచ్‌లో కేవలం 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి రికార్డు సృష్టించాడు. హాఫ్ సెంచరీ అనంతరం తన గర్ల్‌ఫ్రెండ్ మహీకా శర్మకు ముద్దులు పంచుతూ అభిమానులను అలరించాడు. ఈ మ్యాచ్‌లో 63 పరుగులు చేసి, బ్రెవిస్ వికెట్ తీసి భారత్ సిరీస్ గెలవడంలో కీలక పాత్ర పోషించడంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. హార్దిక్ పాండ్యా 2.0 ఎలా ఉంటుందో టీ20 వరల్డ్ కప్ ముందు జస్ట్ టీజర్ చూయించాడు. ఆసియా కప్‌లో గాయపడిన హార్దిక్ కొంతకాలం రెస్ట్ తీసుకున్నాడు. ఆస్ట్రేలియా టూర్‌కి దూరంగా ఉన్న పాండ్యా.. సౌతాఫ్రికా టీ20 సిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. ఆరంభ మ్యాచ్‌లో అద్భుతమైన షాట్లతో హాఫ్ సెంచరీ బాదిన హార్దిక్.. ముగింపు మ్యాచ్‌లో కూడా ఎవ్వడూ ఊహించని షాట్లతో ఫిఫ్టీ బాదాడు. హాఫ్ సెంచరీ చేసిన తర్వాత స్టాండ్స్‌లో ఉన్న తన గర్ల్‌ఫ్రెండ్‌కి ముద్దుల మీద ముద్దులు ఇచ్చేశాడు. అహ్మదాబాద్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన ఆఖరి టీ20లో హార్దిక్ పాండ్యా విశ్వరూపం చూపెట్టాడు. రావడం రావడమే బౌండరీతో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన పాండ్యా.. వరుస ఫోర్లు, సిక్సర్లతో గ్రౌండ్ మొత్తం దద్దరిల్లిపోయేలా చేశాడు. కేవలం 8 బంతుల్లోనే 30 పరుగులు దాటించిన కుంగ్‌ఫూ పాండ్యా, 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసి రికార్డు సృష్టించాడు. టీ20 క్రికెట్‌లో భారత్ తరపున అత్యధిక రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డ్ నెలకొల్పాడు. హాఫ్ సెంచరీ తర్వాత బ్యాట్‌తో గ్రౌండ్ మొత్తానికి అభివాదం చేసిన పాండ్యా, స్టాండ్స్‌లో నుంచి మ్యాచ్‌ని వీక్షిస్తున్న తన గర్ల్‌ఫ్రెండ్ మహీకా శర్మకి ఫ్లయింగ్ కిస్‌లు ఇచ్చాడు. మహీకా కూడా అక్కడ నుంచే ముద్దుల మీద ముద్దులు ఇచ్చేసింది. ఈ సీన్ మొత్తాన్ని కెమెరా మ్యాన్ చాలా చక్కగా కవర్ చేశాడు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా 25 బంతుల్లో ఐదు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 63 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో కూడా కీలకమైన డివాల్డ్ బ్రెవిస్ వికెట్ దక్కించుకున్నాడు.



# టీ 20 వరల్డ్ కప్ 2026కి టీమిండియా స్క్వాడ్ ఇదే!



భారత్ వేదికగా జరిగే టీ 20 వరల్డ్ కప్ 2026తో పాటు న్యూజిలాండ్ సిరీస్‌కు బీసీసీఐ జట్టును ప్రకటించింది. అందరూ ముందుగానే ఊహించనట్టుగా ఈసారి శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కకలేదు. వైస్ కెప్టెన్సీ నుంచి కూడా తప్పించి, స్క్వాడ్ నుంచి తొలగించారు. జితేశ్ శర్మ స్థానంలో ఫుల్ ఫామ్‌లో ఉన్న ఇషాన్ కిషన్‌కు అవకాశం దక్కింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా, అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నారు. ఆల్‌రౌండర్లతో జట్టు బలంగా ఉంది. టీ20 వరల్డ్ కప్ 2026తో పాటు న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. ఈ జట్టు ఎంపికలో ప్రధాన చర్చనీయాంశమైన అంశం శుభ్‌మన్ గిల్‌ను పూర్తిగా జట్టుకు దూరం పెట్టడమే. ఇప్పటివరకు వైస్ కెప్టెన్‌గా కొనసాగిన గిల్‌ను ఆ బాధ్యత నుంచి తప్పించడమే కాకుండా, 15 మంది జట్టులోనూ చోటు ఇవ్వలేదు. గిల్ ఇటీవలి ఫామ్‌పై సెలెక్టర్లు అసంతృప్తిగా ఉన్నారనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంది. వికెట్ కీపర్-బ్యాటర్ జితేశ్ శర్మను కూడా ఈసారి పక్కన పెట్టారు. అతని స్థానంలో మంచి ఫామ్‌లో ఉన్న ఇషాన్ కిషన్‌కు అవకాశం కల్పించారు. సంజు శాంసన్ కూడా వికెట్ కీపర్‌గా జట్టులో కొనసాగుతున్నాడు. టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగనుండగా, అక్షర్ పటేల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, తిలక్ వర్మ, అభిషేక్ శర్మ వంటి ఆల్‌రౌండర్లతో టీమిండియా స్క్వాడ్ చాలా బలంగా ఉంది.బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్‌లతో పాటు హర్షిత్ రాణాకు కూడా చోటు లభించింది. వాషింగ్టన్ సుందర్, రింకూ సింగ్‌లను కూడా జట్టులో చేర్చడం విశేషం. మొత్తానికి బీసీసీఐ ప్రకటించిన టీమిండియా స్క్వాడ్‌తో టీ20 వరల్డ్ కప్ సందడి అప్పుడే మొదలైంది.



## టీ20 వరల్డ్ కప్ 2026, న్యూజిలాండ్ టీ20 సిరీస్‌కు భారత జట్టు

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్),
అభిషేక్ శర్మ,
తిలక్ వర్మ,
హార్దిక్ పాండ్యా,
శివమ్ దూబే,
అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్),
జస్ప్రీత్ బుమ్రా,
అర్ష్‌దీప్ సింగ్,
వరుణ్ చక్రవర్తి,
కుల్దీప్ యాదవ్,
హర్షిత్ రాణా,
సంజు శాంసన్ (వికెట్ కీపర్),
వాషింగ్టన్ సుందర్,
ఇషాన్ కిషన్ ,
రింకూ సింగ్.







# ఆ రోజు గది నుంచి బయటకు రాలేదు..



మలయాళీ నటి కళ్యాణి ప్రియదర్శన్ ఈ ఏడాది 'లోక చాప్టర్ 1: చంద్ర' సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ప్రియదర్శన్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి వచ్చిన ఆమె, తన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ఈ చిత్రంలో సూపర్ హీరోయిన్ పాత్రలో నటించిన కళ్యాణి, విడుదల రోజున తీవ్ర భయానికి గురైనట్లు వెల్లడించింది. ప్రేక్షకులు తన పాత్రను అంగీకరిస్తారో లేదోనన్న ఆందోళనతో బయటికి కూడా రాలేదని తెలిపింది. అయితే సినిమా భారీ విజయం సాధించడంతో ఉపశమనం కలిగిందని చెప్పింది. ఈ విజయం తర్వాత కళ్యాణి పాన్ ఇండియా స్థాయిలో అవకాశాలు అందుకుంటూ, కార్తీతో ఓ భారీ బడ్జెట్ చిత్రంలో నటించనుంది. సినీ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే కేవలం అందం మాత్రమే సరిపోదు, సరైన కథల ఎంపిక, సహనం, టైమింగ్ కూడా ఉండాలి. అలాంటి ప్రయాణంలో తనదైన గుర్తింపును నిర్మించుకుంటూ ముందుకు సాగుతున్న నటి కళ్యాణి ప్రియదర్శన్ . మలయాళ స్టార్ దర్శకుడు ప్రియదర్శన్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పటికీ, 'స్టార్ కిడ్' అన్న ముద్రకే పరిమితం కాకుండా తన నటనతోనే అవకాశాలు సంపాదించుకుంటూ కెరీర్‌ను ముందుకు నడిపిస్తోంది. అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'హలో' సినిమాతో తెలుగులో హీరోయిన్‌గా పరిచయమైన కళ్యాణి, ఆ సినిమా కమర్షియల్‌గా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'చిత్రలహరి' మూవీలో నటించినా తెలుగులో పెద్ద బ్రేక్ మాత్రం దక్కలేదు. దీంతో మలయాళ చిత్రసీమపై ఎక్కువ దృష్టి పెట్టిన ఆమె, అక్కడ మంచి కథలు ఎంచుకుంటూ తన స్థానాన్ని బలపరుచుకుంది. కళ్యాణి కెరీర్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది ఇటీవల విడుదలైన ' లోక చాప్టర్ 1 : చంద్ర' సినిమా. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం మలయాళ చిత్ర పరిశ్రమలో సంచలన విజయాన్ని సాధించింది. సినిమాలో సూపర్ హీరోయిన్ తరహా పాత్రలో కనిపించిన కళ్యాణి, యాక్షన్ సన్నివేశాలు, సాహసాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమా కంటెంట్, స్క్రీన్‌ప్లే, ప్రెజెంటేషన్‌తో పాటు కళ్యాణి నటన కూడా ఈ చిత్ర విజయానికి ప్రధాన కారణంగా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం దాదాపు 300 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు రాబట్టి ఇండస్ట్రీని షాక్‌కు గురిచేసింది. ఇది కళ్యాణి కెరీర్‌లోనే కాదు, మలయాళ చిత్ర పరిశ్రమలోనే అతిపెద్ద బ్లాక్‌బస్టర్లలో ఒకటిగా నిలవడం విశేషం. ఈ విజయంతో ఆమె పేరు పాన్ ఇండియా స్థాయిలో వినిపించడం మొదలైంది. అయితే ఈ విజయానికి ముందు తాను ఎంతో భయపడ్డానని తాజాగా ఓ ఇంటర్వ్యూలో కళ్యాణి వెల్లడించింది. 'లోక చాప్టర్ 1: చంద్ర' విడుదల రోజు తాను విపరీతమైన టెన్షన్‌కు గురయ్యానని చెప్పింది. "నన్ను ప్రేక్షకులు సూపర్ హీరోగా అంగీకరిస్తారో లేదో అన్న భయం వెంటాడింది. విడుదల రోజు భయంతో బయటికి కూడా రాలేదు. నాతో పాటు మా టీమ్ అంతా విమర్శలు వస్తాయేమోనన్న ఆందోళనతో గదుల్లోనే ఉన్నాం. మధ్యాహ్నం వరకు మాకు ఉపశమనం లేదు. కానీ మధ్యాహ్నం 3 గంటల తర్వాత మంచి రివ్యూలు వస్తున్నాయని తెలిసిన వెంటనే అందరం బయటికి వచ్చి సంబరాలు చేసుకున్నాం" అంటూ ఆమె ఆనాటి అనుభవాలను గుర్తు చేసుకుంది. తాము ఎంత భయపడ్డామో అంతకంటే ఎక్కువగా ప్రేక్షకుల స్పందన రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పుకొచ్చింది. ఈ భారీ విజయం తర్వాత కళ్యాణి ప్రియదర్శన్ కెరీర్ ఒక్కసారిగా ఊపందుకుంది. ప్రస్తుతం ఆమె 'జెన్నీ' అనే చిత్రంలో నటిస్తోంది. తాజాగా ఆమె ఓ భారీ బడ్జెట్ చిత్రంలో అవకాశం దక్కించుకున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. దాదాపు 100 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తమిళ స్టార్ హీరో కార్తీకి జంటగా కళ్యాణి నటించనుంది. కార్తీ ప్రస్తుతం తన 29వ చిత్రంగా తెరకెక్కుతున్న 'మార్షల్' అనే పీరియాడికల్ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారు. ఈ సినిమాను కొత్త దర్శకుడు తమిళ తెరకెక్కిస్తుండగా, డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. సముద్ర తీర ప్రాంతాన్ని నేపథ్యంగా తెరకెక్కుతోన్న ఈ పీరియాడికల్ డ్రామా, కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందుతున్నట్లు సమాచారం. ఇలాంటి డిఫరెంట్ కాన్సెప్ట్‌లో నటించడం కళ్యాణి కెరీర్‌కు మరో కీలక అడుగుగా సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# అడ్వాన్స్ బుకింగ్స్‌లో 'జన నాయగన్' దూకుడు...



రాజకీయాల్లోకి అడుగుపెట్టిన దళపతి విజయ్ కెరీర్‌లో చివరి సినిమాగా ప్రచారం పొందుతున్న 'జన నాయగన్'పై అంచనాలు అమాంతం పెరిగాయి. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జనవరి 9న పొంగల్ కానుకగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన 'దళపతి కచేరి' పాటకు ఫ్యాన్స్ నుంచి భారీ స్పందన లభిస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌లో ఈ సినిమా రికార్డులు సృష్టిస్తోంది. యూకేలో తొలి 24 గంటల్లోనే 12,800కు పైగా టికెట్లు అమ్ముడుపోయాయి. విజయ్ చివరి సినిమా అనే భావోద్వేగమే ఈ క్రేజ్‌కు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. తమిళ సినీ ఇండస్ట్రీలో దళపతి విజయ్ పేరు వినిపించగానే అభిమానుల్లో ఉత్సాహం ఉరకలెత్తుతుంది. ఎన్నో మాస్ బ్లాక్‌బస్టర్లతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సొంతం చేసుకున్న విజయ్, ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెడుతూ కెరీర్‌లో చివరి సినిమాగా ' జన నాయగన్ 'ను చేస్తున్నారు. ప్రముఖ దర్శకుడు హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం పవర్‌ఫుల్ పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఈ మూవీలో విజయ్ నిజాయితీగల పోలీస్ అధికారిగా కనిపించి, సమాజంలోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతూ రాజకీయాల్లోకి అడుగుపెట్టే పాత్రలో నటిస్తున్నట్లుగా తెలుస్తోంది. హీరోయిన్‌గా పూజా హెగ్డే నటిస్తుండగా, మలయాళం బ్యూటీ మమిత బైజు విజయ్ కూతురు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. ముఖ్యంగా నవంబర్‌లో విడుదలైన ఫస్ట్ సింగిల్ 'దళపతి కచేరి' పాట సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. అనిరుధ్ అందించిన మాస్ బీట్‌కు విజయ్ స్వయంగా గొంతు కలపడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. టాలీవుడ్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ రూపొందించిన డాన్స్ మూమెంట్స్ ఈ పాటకు అదనపు ఆకర్షణగా నిలిచాయి. ఇక తాజా విడుదల చేసిన సెకండ్ సింగిల్ కూడా విశేషంగా ఆకట్టుకుంటోంది. కేవలం ఒక్కరోజులోనే యూట్యూబ్‌లో 25 మిలియన్ వ్యూస్ వచ్చాయంటేనే రెస్పాన్స్ ఏం రేంజులో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక 'జన నాయగన్' అడ్వాన్స్ టికెట్ బుకింగ్స్ విషయంలో ఇప్పటికే హిస్టరీ క్రియేట్ చేస్తోంది. విజయ్ చివరి సినిమా అనే ప్రచారం, అలాగే ప్రమోషన్స్‌కు వస్తున్న భారీ రెస్పాన్స్ కారణంగా ముందస్తు బుకింగ్స్ ఊహించని స్థాయిలో సాగుతున్నాయి. యూకేలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమైన తొలి 24 గంటల్లోనే 12,800కు పైగా టికెట్లు అమ్ముడుపోవడం ఇండస్ట్రీని ఆశ్చర్యపరిచింది. ఇప్పటివరకు విజయ్ నటించిన 'లియో' చిత్రం 10,200 టికెట్లతో రికార్డు సృష్టించగా, ఇప్పుడు 'జన నాయగన్' ఆ రికార్డును అవలీలగా దాటేసింది. యూకే మాత్రమే కాకుండా ఇతర ఓవర్సీస్ మార్కెట్లలో కూడా బుకింగ్స్ వేగంగా పెరుగుతున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. విడుదలకు ఇంకా 20 రోజుల సమయం ఉండగానే ఈ స్థాయిలో అడ్వాన్స్ సేల్స్ జరగడం సినిమా మీద ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా మారింది. ఈ చిత్రానికి అదనపు బలంగా మారింది విజయ్ రాజకీయ ప్రయాణం. తమిళగ వెట్రి కజగం (Tamilaga Vettri Kazhagam - TVK) పేరుతో సొంత రాజకీయ పార్టీని స్థాపించిన విజయ్, 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. ఇకపై సినిమాల్లో నటించనని ఆయన ప్రకటించడంతో 'జన నాయగన్'నే తన చివరి సినిమాగా అభిమానులు భావిస్తున్నారు. ఈ భావోద్వేగమే సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. అభిమానులు తమ అభిమాన హీరోకు ఒక ఎపిక్ ఫేర్‌వెల్ ఇవ్వాలనే ఉద్దేశంతో థియేటర్లకు భారీగా తరలించేందుకు సిద్ధమవుతున్నారు.

# కాశీ విశ్వేశ్వరుడి సన్నిధిలో బాలయ్య...



నటసింహం నందమూరి బాలకృష్ణ ఉ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిన 'అఖండ 2: తాండవం' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్‌డ్ రెస్పాన్స్‌ను సొంతం చేసుకుంది. విడుదల అనంతరం బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను వారణాసిలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బాలయ్య 'అఖండ 2' కేవలం తెలుగు సినిమా మాత్రమే కాదని, ఇది భారతీయులందరూ చూడాల్సిన సినిమా అని అన్నారు. నటసింహం నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ మూవీ ' అఖండ 2 : తాండవం' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'అఖండ' సినిమాతో సంచలన విజయం అందుకున్న ఈ కాంబినేషన్ నుంచి సీక్వెల్ రావడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే విడుదలైన తర్వాత ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను పూర్తిస్థాయిలో అందుకోలేకపోయిందనే టాక్ వినిపించింది. తొలి రోజుల్లో ఓపెనింగ్స్ బాగానే ఉన్నప్పటికీ, ఆ తర్వాత కలెక్షన్లు గణనీయంగా పడిపోయినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయ. మాస్ యాక్షన్, ఆధ్యాత్మిక నేపథ్యం ఉన్నప్పటికీ కథనం, ట్రీట్మెంట్ విషయంలో చాలామంది ప్రేక్షకులు నిరాశ వ్యక్తం చేశారు. అయినప్పటికీ బాలకృష్ణ అభిమానులు మాత్రం ఈ సినిమాపై ఆసక్తి చూపించారు. 'అఖండ' నుంచి వరుస విజయాలతో సీనియర్ హీరోల్లో టాప్‌గా నిలిచిన బాలకృష్ణ విజయ పరంపరకి 'అఖండ 2' బ్రేక్ వేసిందనే మాట ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. ఈ సినిమా థియేటర్లలో ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిని సందర్శించింది. బాలకృష్ణతో పాటు దర్శకుడు బోయపాటి శ్రీను కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇప్పటికే సినిమా విడుదలకు ముందు కూడా పలు ఆలయాలను సందర్శించిన చిత్ర బృందం, ఇప్పుడు సినిమాకు స్పందన వస్తున్న తరుణంలో మరోసారి స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కాశీ విశ్వనాథుడి ఆలయంలో పూజల అనంతరం బాలకృష్ణ మీడియాతో హిందీలో మాట్లాడటం అందరి దృష్టిని ఆకర్షించింది. బాలకృష్ణ మాట్లాడుతూ ...'అఖండ 2: తాండవం' కేవలం ఒక తెలుగు సినిమా మాత్రమే కాదని, ఇది భారతీయులందరూ చూడాల్సిన సినిమా అని వ్యాఖ్యానించారు. ఈ సినిమాలో తాను సనాతన సైనికుడిగా నటించానని, నేటి తరం సనాతన ధర్మం విలువలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. భక్తి, ధర్మం ప్రధానాంశాలుగా ఈ సినిమాను రూపొందించామని, అందుకే ఈ చిత్రానికి దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని బాలకృష్ణ అన్నారు. ఈ సినిమా గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు కూడా వివరించామని, ఆయన నుంచి అభినందనలు అందాయని వెల్లడించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ తన తండ్రి ఎన్టీఆర్‌ను గుర్తు చేసుకుంటూ, తన యాభై ఏళ్ల సినీ ప్రయాణం గురించి మాట్లాడారు. సినిమా అనేది కేవలం నటన మాత్రమే కాదని, ప్రపంచవ్యాప్తంగా ప్రజలతో కనెక్ట్ అయ్యే శక్తివంతమైన మాధ్యమమని అన్నారు. ఇన్నేళ్లుగా కథానాయకుడిగా కొనసాగుతుండడం తనకు గర్వకారణమని తెలిపారు. 'అఖండ 2' ద్వారా తాము చెప్పాలనుకున్న సందేశం ప్రేక్షకులకు చేరువైందని వెల్లడించారు. ఈ చిత్రంలో బాలకృష్ణ రెండు విభిన్న పాత్రల్లో నటించారు. ఒక పాత్రలో ఎమ్మెల్యేగా కనిపించగా, మరో పాత్రలో అఘోరిగా దర్శనమిచ్చారు. ఆది పినిశెట్టి, సంయుక్త తదితరులు కీలక పాత్రల్లో నటించారు. తమన్ సంగీతం అందించిన ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించారు. ఇక 'అఖండ' యూనివర్స్ నుంచి మరో సినిమా కూడా రాబోతున్నట్లు చిత్ర బృందం హింట్ ఇవ్వడంతో, అభిమానుల్లో కొత్త ఆసక్తి మొదలైంది. 'జై అఖండ' అనే టైటిల్‌పై కూడా చర్చలు జరుగుతున్నాయి. అయితే బాలకృష్ణ ప్రస్తుతం రెండు చిత్రాలతో బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్టు ఆలస్యమయ్యే అవకాశాలున్నాయి.

# మళ్లీ యూనిఫామ్ వేసుకుంటోన్న సూర్య..



పోలీస్ పాత్రలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో సూర్య, సింగం సిరీస్‌తో మాస్ ఆడియన్స్‌లో అపారమైన క్రేజ్ సంపాదించారు. దురై సింగం పాత్రలో ఆయన పవర్‌ఫుల్ యాక్టింగ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. సింగం 3 తర్వాత పోలీస్ జానర్‌కు దూరంగా ఉన్న సూర్య, తాజాగా తన 47వ సినిమాలో మళ్లీ పోలీస్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. 'ఆవేశం' దర్శకుడు జిత్తు మాధవన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇదిలా ఉండగా, సింగం 4పై కూడా చర్చలు మొదలయ్యాయి. సూర్య మళ్లీ నరసింహంగా వస్తారా అన్న ఆసక్తితో అభిమానులు ఎదురుచూస్తున్నారు. సౌత్ ఇండియన్ సినిమాలో పోలీస్ పాత్రలు అనగానే ప్రేక్షకులకి వెంటనే గుర్తొచ్చే హీరో సూర్య . కెరీర్ తొలినాళ్లలో 'కాక్క కాక్క' ('ఘర్షణ' మాతృక) చిత్రంలో ఐపీఎస్ ఆఫీసర్‌గా కనిపించిన సూర్య.. ఆ తర్వాత సింగం సిరీస్‌తో పోలీస్ అంటే ఇలా ఉండాల్రా అన్నట్లుగా ప్రేక్షకుతో చప్పట్లు కొట్టించుకున్నారు. హరి దర్శకత్వంలో తెరకెక్కిన 'సింగం' సిరీస్ సూర్య కెరీర్‌లోనే ఓ కీలక మైలురాయిగా నిలిచింది. దురై సింగం (తెలుగు చిత్రంలో ఆయన పేరు నరసింహం') అనే నిజాయితీ, ధైర్యం కలిగిన పోలీస్ ఆఫీసర్ పాత్రలో సూర్య చూపించిన పవర్‌ఫుల్ యాక్టింగ్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. 2010లో విడుదలైన 'సింగం' సినిమా తమిళ్‌తో పాటు తెలుగులో కూడా భారీ విజయం సాధించింది. ఆ తర్వాత వచ్చిన 'సింగం 2' (2013), 'సింగం 3' (2017) సినిమాలు కూడా మంచి స్పందన పొందాయి. ఈ సిరీస్‌తో సూర్యకి తెలుగులోనూ భారీ క్రేజ్ ఏర్పడింది. 'సింగం 3' తర్వాత సూర్య మళ్లీ పూర్తిస్థాయి పోలీస్ జానర్ సినిమా చేయకపోవడం అభిమానులను నిరాశకు గురి చేసింది. 'సింగం 4' ఉంటుందని డైరెక్టర్ హరి ఎప్పుడో చెప్పినా ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు. అయితే తాజాగా మళ్లీ సూర్య పోలీస్ అవతార్‌లోకి మారుతున్నారన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఇటీవలే సూర్య 47వ సినిమా అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో సూర్య పోలీస్ పాత్రలో కనిపించబోతున్నారని ఇప్పటికే టాక్ వినిపిస్తోంది. మలయాళంలో 'ఆవేశం' వంటి సూపర్ హిట్ సినిమాను తెరకెక్కించిన దర్శకుడు జిత్తు మాధవన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తమిళ సినీ వర్గాల సమాచారం ప్రకారం ఈ సినిమాలో సూర్యని సంప్రదాయ పోలీస్‌గా కాకుండా ఒక బ్యాడ్ పోలీస్ క్యారెక్టర్‌గా ప్రెజెంట్ చేయనున్నారట. ప్రస్తుతం ' **Suriya** 47 ' వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ ప్రోమో కట్‌ను కూడా ప్లాన్ చేస్తున్నారని, అందుకోసం ప్రత్యేకంగా షూటింగ్ జరుగుతోందని సమాచారం. త్వరలోనే ఆ ప్రోమోను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. సూర్య పోలీస్ పాత్రలో కనిపించనున్నాడన్న వార్తే సినిమాపై అంచనాలను భారీగా పెంచుతోంది. గతంలో సింగం సిరీస్‌లో చూపించిన ఎనర్జీ, డైలాగ్ డెలివరీ, యాక్షన్ సీన్స్ మళ్లీ ఈ సినిమాలో చూడొచ్చన్న ఆశ అభిమానుల్లో కనిపిస్తోంది. ఇటీవల ప్రయోగాత్మక కథలతో సినిమాలు చేస్తున్న సూర్యకి, ఈ చిత్రం మాస్ ఆడియన్స్‌ను మెప్పించే సినిమా అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com